సూర్య

16వ వసంతంలోకి

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

శనివారం 27 మే 2023

పేజీలు : 8


# వైద్యం... మా ఇష్టం...

- పసి పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇందిరా ఆసుపత్రి
- కాలం చెల్లిన సెలైన్ బాటిల్‌తో వైద్యం
- ఆసుపత్రి రిజిస్ట్రేషన్ డాక్టర్ ఒకరు
- వైద్యం చేసేది మరొకరు
- పట్టించుకోని వైద్యాధికారులు
- రాజకీయ ఒత్తిళ్లు కారణమా?
- ముడుపులు కారణమా




కాల పరిమితి అయిపోయిన మందులతో వైద్యం చేస్తున్న ఇందిరా ఆసుపత్రి




ఒక సంవత్సరం ఎక్స్‌పైరి డేట్ అయిపోయిన సెలిన్ బాటల్



ఆసుపత్రి ముందు వాడి పడేసిన అన్న ఈ వాడే పాడేసిన మెడికల్ వేస్టేజ్

శంకర్పల్లి మేజర్ న్యూస్(మే 26) వైద్యం... మా ఇష్టం... అనే రీతిలో శంకరపల్లి లో ఓ ప్రైవేటు ఆసుపత్రి పసపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతుంది. శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని ఇందిరా ఆసుపత్రిలో కాలం చెల్లిన సెలీన్ ఎక్కించడంతో, ఓ పాప అనారోగ్యానికి గురైంది. పరిగి కి చెందిన సృాఎజన(14), అనారోగ్యం తో ఇందిరా ఆస్పత్రిలో వైద్యం చేసుకుందామని వస్తే, అక్కడి డాక్టర్ వైద్యం చేసేది పోయి, కాల పరిమితి అయిపోయిన సెలీన్ బాటల్ ఎక్కించడంతో ఆ బాలిక అనారోగ్యం విషమించడంతో సంగారెడ్డిలోని సన్ రైస్ ఆస్పత్రిలో చికిత్స కోసం తీసుకెళ్లారు. మిగతా 2లో

# వికారాబాద్‌లో నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

## వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 26): నకిలీ విత్తనాలు అమ్మితే కేసులు నమోదు చేస్తామని వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఉదయం వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లిలో నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్న వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోటిరెడ్డి విలేకరుల సమావేశం వికారాబాద్ పోలీస్ స్టేషన్లో నిర్వహించారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి వివరాలు వెల్లడిస్తూ... వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లి చౌరస్తాలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పదంగా ఒక వ్యక్తి రెండు బ్యాగులతో సంచరిస్తున్నట్లు గుర్తించారన్నారు. మిగతా 3లో

# ప్రజా సమస్యలు పట్టించుకోని అధికారులు, బిఆర్ఎస్ నాయకులు

- శ్రీరామ కాలనీలో నెలల తరబడి రోడ్డుపై మురుగు కాలువలు
- సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ధర్నా, బిజెపి నేతల ఆరోపణలు





జల్ పల్లి మేజర్ న్యూస్ (మే 26)మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని, జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో ప్రజా సమస్యలు గాలికొదిలేస్తున్న అధికారులు, బిఆర్ఎస్ నాయకులు.నెలల తరబడి రోడ్డుపై మురుగు పారుతున్న కనీస స్పందన లేని నాయకులు, అధికారులు. అసలు జల్ పల్లి మున్సిపాలిటీలో శ్రీరామ కాలనీ ఉందా లేదా అని ప్రశ్నిస్తున్న? బిజెపి నేతలు.ఉంటే సమస్యలు ఎందుకు పరిష్కరించడం లేదని ఆరోపిస్తు న్నారు.కోట్ల రూపాయల వ్యయంతో మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తున్నామని, గొప్పలు చెబుతున్న బిఆర్ఎస్ నాయకులు, శ్రీరామ కాలనీలో ఉన్న సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదో తెలుపాలని అంటున్న స్థానిక బిజెపి నేతలు. కాలనీలోని ప్రజలు, వాహనదారులు, రోడ్ల వెంబడి నడవాలన్నా ప్రయాణం చేయాలన్న దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్న, పట్టించుకున్న దాఖలు లేవు.స్థానికంగా వ్యాపారాలు చేసుకుంటున్న వారు దుర్గంధంతో నాన అవస్థలు పడుతున్నారు.కాలనీ ప్రజలు, పిల్లలు, వృద్దులు రోగాల బారిన పడుతున్న మాకేమి పట్టనట్టుగా మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారు. మున్సిపల్ అధికారులు కేవలం అధికారంలో ఉన్న నాయకుల చేతిలో కీలుబొమ్మలా పనిచేస్తున్నారని, మున్సిపల్ చైర్మన్, కమిషనర్ అధికారంలో ఉన్న నాయకులకి వత్తాసు పలుకుతున్నారని అంటున్న బిజెపి నేతలు.స్థానిక ప్రజలు, కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే? మా దగ్గర మురుగు కాలువలకు సంబంధించి మిషనరీలు లేవు అవి వచ్చినప్పుడే మేము పని చేస్తాము అనడం విడ్డూరంగా ఉంది మిగతా 2లో

# కొడంగల్‌లో బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం

## కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎ. చంద్రశేఖర్



సమావేశంలో పాల్గొన్న బీజేపి నాయకులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 26) భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల మంజునాథ ఏసీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సదానంద రెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బిజెపి పార్టీ నాయకుడు చంద్రశేఖర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీకృష్ణ గౌడ్ , మాజీ జెడ్పి వైస్ చైర్మన్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ నంద కుమార్ యాదవ్ హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బిజెపి నాయకుడు మురళీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీలో సీసీ రోడ్లు పంచాయతీకి ట్రా లి తో కూడిన ట్రాక్టర్, మరియు వైకుంఠధామం, రైతు వేదికలు, ప్రకృతి వనాలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా పథకాలకు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మోడీ నాయకత్వంలో వందల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి అందించడం జరిగిందని రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి మొత్తం కేంద్రానికే చెందుతుందని కేంద్ర ప్రభుత్వా నిధులతో చేపట్టిన పథకాలను బి ఆర్ ఎస్ ప్రభుత్వం మేమే చేశామని డబ్బా కొట్టు కోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. బూత్ కమిటీ సభ్యులు విస్తృతంగా ప్రజలలోకి వెళ్లి భారతీయ జనతా పార్టీ ఇప్పటివరకు చేసిన పథకాలు అభివృద్ధి పనుల గురించి తెలియ జేయాలని టిఆర్ఎస్ పార్టీ మాటలు నమ్మవద్దని ప్రజలకు విడమరిచి చెప్పాలని దిశా నిర్దేశం చేశారు . మాజీ మంత్రి బిజెపి నాయకుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడైనా ఎన్నికలు జరగవచ్చు అని ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సైనికుడి వలె సిద్ధంగా ఉండాలని నిత్యం ప్రజలతో కలిసి భారతీయ జనతా పార్టీ పథకాల గురించి చెప్పాలని మిగతా 3లో

# విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

## ఏడిఏ లక్ష్మి కుమారి



దోమ, మేజర్ న్యూస్ (మే 26)ః దోమ మండల పరిధిలోని ఫర్టిలైజర్ దుకాణాలను అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ లక్ష్మి కుమారి దోమ ఎస్సై విశ్వజన్ తో శుక్రవారం కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి కుమారి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, వ్యవధి పూర్తయిన మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రషీదు తప్పని సరిగా ఇవ్వాలని అన్నారు. షాపుల యజమానులు లైసెన్స్ లు కలిగి ఉండాలని, రికార్డులు తప్పని సరిగా నిర్వహించాలని,స్టాక్ పాయింట్ వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దోమ మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావ్, పోలీసు సిబ్బంది, నిర్వాహకులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఓబిసి డిపార్ట్మెంట్ జాయింట్ కన్వీనర్‌గా దేరంగుల బాలరాజు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే, 26): మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసి డిపార్ట్‌మెంట్ జాయింట్ కన్వీనర్‌గా మండలంలోని ప్రతాప్‌సింగారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దేరంగుల బాలరాజును నియమించారు. ఈ మేరకు జిల్లా ఓబీసి సెల్ చైర్మన్ గువ్వ రవి ముదిరాజ్ నియామక పత్రం జారీ చేసి బాలరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన పదవిని సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని చెప్పారు. రాష్ట్ర ఓబీసి డిపార్ట్‌మెంట్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, జిల్లా చైర్మన్ గువ్వ రవిముదిరాజ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్‌గౌడ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు బాషగళ్ల విజయ్‌కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నాగులపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగ వస్తువులను ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలలో అందివ్వండి

### పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే, 26): ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న పలు రకాల వస్తువులు, పాత బట్టలు, చెప్పులు, పుస్తకాలను తిరిగి ఉపయోగంలోకి తేవడానికి ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ నిరుపయోగంగా ఉన్న బొమ్మలు, ప్లాస్టిక్ వస్తువులు, పాత బట్టలు, చెప్పులు, పుస్తకాలను ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలలో అందివ్వాలని పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి కోరారు. పోచారం మున్సిపాలిటీ నారపల్లిలోని 14, 15వ వార్డులలో శుక్రవారం కమిషనర్ సురేష్‌తో కలిసి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తు రానున్న వర్షాకాలంలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా నాలాలలో చెత్త తొలగింపు, దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బవతి నర్సింహ్మా, మందడి నరేందర్‌రెడ్డి, రాఘువేందర్, వర్క్ ఇన్స్‌పెక్టర్ శివారెడ్డి, సూపర్‌వైజర్ వినోద్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందని ద్రాక్షాల డబుల్ బెడ్ రూములు

- అర్హులను వెతుకుతున్నామంటూ కాలయాపన తప్ప ముందుకు సాగని డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీ
- శిథిలవస్థలో డబుల్ బెడ్ రూములు
- జాకట ప్రేమ్ దాస్



మేడ్చల్ మేజర్ న్యూస్ (మే 26)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇల్లు లేని ప్రతి ఒక్క పేదవారికి డబుల్ బెడ్ రూమ్ లో అందజేస్తామని ఎన్నికల్లో విజయం సాధించి డబుల్ బెడ్ రూమ్ లో ఉసెత్తని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కోసమే డబుల్ బెడ్ రూమ్ లో డ్రామాలు అని బిజెపి పార్టీ మేడ్చల్ మున్సిపల్ పట్టణ కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డ్ లో డబుల్ బెడ్ రూమ్ లో నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నాయని డబుల్ బెడ్ రూములు శిథిలవస్తులకు చేరాయని డబుల్ బెడ్ రూమ్ లో అసంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారాయని మున్సిపల్ పరిధిలోని ఇల్లులేని పేదలందరికి డబుల్ బెడ్ రూములు తక్షణంకేటాంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి పార్టీ మేడ్చల్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్ డిమాండ్ చేశారు.

# పూడూర్ గ్రామ పురోహితునికి నంది పురస్కారం




మేడ్చల్ మేజర్ న్యూస్ (మే 26)ః మండలంలోని పూడూర్ గ్రామానికి చెందిన పురోహితుడు కలగ వెంకటేశ్ శర్మకు నందిపురస్కారం దక్కింది. శ్రీ త్రినయన సాంస్కృతిక కళానిలయం ఆద్వర్యంలో శుక్రవారంనగరంలోని త్యాగరాయ గానసభలో ఉగాది నంది పురస్కార మహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ చైర్మెన్ శ్రీనివాస్ గుప్త పూడూరు చెందినవైదిక పూరరహిత విభూషణ రత్న వెంకటేశ్ శర్మకు నంది పురస్కారాన్ని ప్రధానం చేశారు.సాంస్కృతిక సేవా సంస్థ స్థాపక కార్యదర్శి శివకుమార్, శ్రవణ్‌కుమార్, తదితరులుపాల్గొన్నారు.

# యువత సన్మార్గంలో ముందుకు సాగాలి

## దోమ ఎస్ఐ విశ్వజన్



దోమ, మేజర్ న్యూస్ (మే 26)ఃగ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో ముందు కొనసాగాలని ఎస్సై విశ్వజన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంగా గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతూ మైనర్ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరించేందుకు ముందుకు సాగుతున్నామని తెలిపారు. మైనర్ బాలికను కిడ్నాప్ కు గురి చేయడం, అత్యాచారాలకు పాల్పడడం వంటి వారిపై ఐపిసి సెక్షన్363 కింద కేసులు నమోదు చేస్తామన్నారు. మైనర్ బాలికల పట్ల శారీరకంగా వ్యవహరిస్తే రేప్ కేసు నమోదు చేయడం తో పాటు ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. యువత ప్రతి ఒక్కరు తల్లిదండ్రులను గౌరవిస్తూ ఉన్నత చదువులు చదివే దిశగా అడుగులు వేయాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ తమ గమ్యాలను ఎంచుకునేందుకు పట్టుదలతో ముందుకు సాగాలని కోరారు. గ్రామాలలో మైనర్ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే 100 కాల్ చేయాలని తెలిపారు.

# వికారాబాద్‌లో నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

***మొదటిపేజీ తరువాయి...*** ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా జాగర్లమూడి శ్రీనివాసరావు తండ్రి నిరంజన్ రావు ఇతనిది గుంటూరు జిల్లా బాపట్ల నుంచి వికారాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చి రెండు బ్యాగుల నిండా నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లను కేజీ, కేజీ తయారు చేసి 25 ప్యాకెట్లు అమ్మేందుకు వచ్చినట్లు తెలిపారు. శ్రీనివాసరావు గత సంవత్సరం పెద్ద ఎత్తున సదానంద బ్రాండ్ హెచ్డి కాటన్ విత్తనాలను పండించినాడని, ఈ కాటన్ విత్తనాలకు తెలంగాణలో మంచి గిరాఖీ ఉందని గ్రహిచిన అతను తాను పండించిన హెచ్డి కాటన్ పత్తిని కర్నూల్ లో జిమ్మింగ్ చేసి సుమారు 10 నుంచి 12 క్వింటాల వరకు సిద్ధం చేసుకుని దానికి గులాబీ రంగు తైమి తొక్సిన్ 30% రసాయనాన్ని కలిపి వికారాబాద్, నారాయణ పెట్ జిల్లాలో అమ్మేందుకు వచ్చినట్లు విచారణలో తేలిందన్నారు. నకిలీ విత్తనాలను అమ్మేందుకు వికారాబాద్ వచ్చిన శ్రీనివాస్రావును వికారాబాద్ లో అదుపులోకి తీసుకున్నారు. వీటితో పాటు ఇతడు దాచిపెట్టిన కర్ణాటక రాష్ట్రంలోని ముదేల్లి మండలంలో ఈర్లపల్లి గ్రామానికి వెళ్లి అక్కడ దాచిపెట్టిన సుమారు 9.75 క్వింటాల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాక గత రెండు రోజుల క్రితం కరుణము వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మోమిన్ పెట్ మండలంలో ఇదే విధంగా నకిలీ పత్తి విత్తనాలు నమ్ముతూ ఉండగా,అతని వద్ద నుంచి 1 క్వింటా నకిలీ పత్తి విత్తనాలు పట్టుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ వివరించారు. ఇద్దరిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రైతులు కచ్చితంగా పత్తి విత్తనాలను లైసెన్స్ ఉన్న షాపులోనే కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా రశీదు తీసుకోవాలన్నారు. లూజ్ కాటన్ సీడ్ ను రైతులు ఎవరు కొనుగోలు చేయవద్దని, లూజ్ కాటన్ సీడ్ ను కొన్న, అమ్మినవారికి సహకరించిన అందరిపై కేసు నమోదు అవుతాయన్నారు. ఈ నకిలీ విత్తనాలు పట్టుకున్న టాస్క్ ఫోర్స్ సీఐ వెంకటేశం, వికారాబాద్ సిఐ శ్రీనును జిల్లా ఎస్పీ కోటిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు వినోద్ కుమార్,జ్యోతి ఉన్నారు.

# కొడంగల్‌లో బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం

***మొదటిపేజీ తరువాయి...*** ఎన్నికలు సమీపిస్తుండడంతో గ్రూపు రాజకీయాలను స్వస్తిపలకాలని కలసికట్టుగా పనిచేయాలని తెలంగాణలో భాజాపా ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మాజీ జెడ్పి వైస్ చైర్మన్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ నందకుమార్ యాదవ్ మాట్లాడుతూ వందే భారత్ రైళ్లు మరియు రైలు కోచ్ ఫ్యాక్టరీ మరియు జాతీయ రహదారులు , వైద్య కాలేజీలు ఇంజనీరింగ్ కాలేజీలు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు తెలంగాణ రాష్ట్రానికి అందించిన ఘనత కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కె చెందుతుందని తెలంగాణ అభివృద్ధి పథంలో భాజపాతి ఎనలేని కృషి ఉందని మిగులు బడ్జెట్ తో సంపన్న రాష్ట్రం గ ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని ఎద్దేవ చేశారు. జిల్లా అధ్యక్షుడు సదానంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కమీషన్ల పాలన సాగుతోందని దోచుకో దాచుకో అనే లెక్కన తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని కెసిఆర్ మాటలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని జోష్యం చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శి యు రమేష్ మాట్లాడుతూ కార్యకర్తలు ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని భారతీయ జనతా పార్టీ గెలుపుకు ముందు వరుసలో నిలవాలని సోషల్ మీడియాలో బిజెపి పార్టీ నాయకులపై వచ్చే కథనాలు అవస్తవమని కార్యకర్తలు వాటిని నమ్మవద్దని ఎలాగైనా బిజెపి పార్టీని ఓడించాలనే ఉద్దేశంతో కార్యకర్తలను అయోమయంలో పడేయడానికి అలా చేస్తున్నారని కార్యకర్తలు వాటిని చూసి మోసపోవద్దని కొన్ని ఉదాహరణలు వారికి విడమర్చి చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని కార్యకర్తలు సంయమనంతో ఓర్పుతో నేర్పుతో ప్రజలలోకి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని భారతీయ జనతా పార్టీ పథకాల గురించి వారికి తెలియజేయాలని భారతీయ జనతా పార్టీకి ఓటు వేసే విధంగా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు ఇషా నిర్దేశం చేశారు . కార్యక్రమంలో కూర వెంకటయ్య , బాబయ్య నాయుడు , వికారాబాద్ తాండూర్ పరిగి కొడంగల్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జులు పార్టీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మండలాల అధ్యక్షులు బూత్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు కొడంగల్ నియోజకవర్గానికి చెందిన నాయకులు టౌన్ ప్రెసిడెంట్ మోహన్ రావు, చంద్రప్ప, కృష్ణ యాదవ్, రావులపల్లి మొగులప్పా , గంటి సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



మేడ్చల్,మేజర్ న్యూస్(మే 26)ః గుండ్ల పోచంపల్లి ము న్సిపల్ పరిధిలోని జ్ఞానాపూర్ గ్రామానికి చెందిన బాలస్వామి కుమా రుడు ప్రేమ్ కుమార్ వివాహం దివ్యబాల తో జ్ఞానాపూర్ లోని నిష్కలంక మాత చర్చి నందు వైభవంగా నిర్వహిం చారు. ఈ వివాహ వేడుకకు ముఖ్యఅతిథిగా టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హరి వర్ధన్ రెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం అధికార ప్రతినిధి గరిశల సురేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ భగవాన్ దాస్, వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

## బాల్య వివాహాల అవగాహన సదస్సులో తాసిల్దార్ రమేష్ కుమార్



కుల్కచర్ల మేజర్ న్యూస్ (మే 26)ః గ్రామాల్లో బాల్యవివాహాలను జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తాసిల్దార్ రమేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఎక్కువగా బాల్య వివాహాలను జరిగేందుకు ఆస్కారం ఉంటుంది అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి బాల్యవివాహాలు జరగకుండా చూడాలని బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారి తెలిపారు. ఈ కార్యక్రమంల ఎంపీపీసత్య హరిచంద్ర, జడ్పిటిసి రాందాస్ నాయక్, ఎస్సై శ్రీశైలం, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రియదర్శిని, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆంజనేయులు, ఎంపీడీవో ఆఫీస్ సూపరిండెంట్ రమేష్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ రామచంద్రయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ, అంగన్వాడి టీచర్స్, మండలంలోని పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు ఆహ్వానం...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 26)ః ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ( రంగారెడ్డి,మేడ్చల్, వికారాబాద్) ఔట్ సోర్సింగ్ పద్ధతి లో మైనార్టీ గురుకులాల్లో ఇంగ్లీష్ మీడియం లో బోధించుటకు టిజిటి, పిజీటి, జూనియర్ లెక్చరర్స్ అభ్యర్థులు అవసరం ఉందని, అర్హత , ఆసక్తి గల అభ్యర్థులు తమను సంప్రదించాలని వినాయక అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ కోరుతోంది. పూర్తి వివరాలకు ఉప్పల్ క్రాస్ రోడ్ , హైదరాబాద్, సెల్ నెంబర్: 8341852618, 7416553834, 9922337002 సంప్రదించ వచ్చు. అలాగే రెస్యూము ను vinayakaoutsourcingagency@Gmail.com పంపుకోవచ్చని అన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ భవాని రాఘవేందర్ గౌడ్



మేడ్చల్ మేజర్ న్యూస్ (మే 26)ః కంటి వెలుగు శిబిరాన్ని వార్డు ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలి మేడ్చల్ మున్సిపల్ 18 వ వార్డు కౌన్సిలర్ భవాని రాఘవేందర్ గౌడ్ అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డు లో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కౌన్సిలర్ భవాని రాఘవేందర్ గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తమ వార్డులో పెద్ద ఎత్తున ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్థానికంగా కంటి సమస్యలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న వార్డు ప్రజలకు కంటి పరీక్షల అనంతరం కండ్ల జోడ్లను అందజేస్తున్నామన్నారు. వార్డు ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్య అధికారులు , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దు

## జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



ధారుర్, మేజర్ న్యూస్ ( మే 26)ః వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు. శుక్రవారం మండలం పరిధిలోని గట్టేపల్లి లో ధారుర్ ఏ ఎమ్ సి, ధారుర్ కేంద్రంలో పిఏసిఎస్ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మార్వో భువనేశ్వర్ తో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని, తేమశాతం 17 కంటే లోపల ఉండేటట్లు చూడాలన్నారు. తాలు, చత్త చదరం లేకుండా తూర్పుల పట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. తూకంలో అవకతవకలు జరగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. లారీలు గాన్ని బ్యాగులు రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్, డిటి విజయ్, ఏఈఓ లు సంజు రాథోడ్, సుజాత కొనుగోలు కేంద్రాల సిబ్బందులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్గా పాండురంగారెడ్డి





బషీరాబాద్ మేజర్ న్యూస్ (మే 26)ః బషీరాబాద్ మండల రైతు సమన్వయ సమితి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం గ్రామస్థాయి రైతు సమన్వయ సమితి బషీరాబాద్ మండల కోఆర్డినేటర్గా పర్వత్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత పాండురంగారెడ్డి నియమించారు. మండలం గ్రామ స్థాయి రైతు సమితి కోఆర్డినేటర్గా 23 మంది సభ్యులకు అవకాశం కల్పించారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి. చే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పాండురంగ రెడ్డి కి, 23 మంది సభ్యులకు గజమాలతో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో పాండురంగ రెడ్డి మాట్లాడుతూ..నాపై నమ్మకంతో రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ గా బాధ్యతలు అప్పగినందుకు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్, నూతనంగా ఎన్నుకోబడిన రైతు సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు...కేసు నమోదు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (మే 26): పేకాట ఆడుతున్న 7 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై ఏ.రవిగౌడ్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం కొడంగల్ మండల పరిధిలోని కస్తూర్పల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న 7 మందిని అదుపులోకి తీసుకొని వారి దగ్గరి నుంచి రూ.3500 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# గంజాయి స్థావరంపై ఎస్.ఓ.టి దాడులు

## రెండు కిలోల గంజాయి స్వాధీనం



కీసర, మేజర్ న్యూస్ (మే 26)ః రాంపల్లి బీరప్ప గుడి సమీపంలో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి అమ్ముతున్న స్థావరంపై విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్.ఓ.టి ఎల్బీ నగర్ పోలీస్ బృందం దాడులు జరిపారు. శుక్రవారం జరిగిన ఈ దాడి లో దాదాపు రెండు కిలోల గంజాయి మరియు ఒక ద్వి చక్ర వాహనం , నాలుగు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విలువ సుమారుగా లక్ష వరకు ఉంటుందని అంచన వేసిన ఎస్ఓటి పోలీసులు లోకేష్ , సాయి శంకర్ , మధు మోహన్ , కిరణ్ , మోహన్ అనే నిందితులను పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి కీసర పోలీసుల కు అప్పగించి రిమాండ్ చేశారు.

# వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్ అశోక్



పరిగి మేజర్ న్యూస్ (మే 26)ః పరిగి మున్సిపల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ ను శుక్రవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని సూచించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరగా అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎదిరే కృష్ణ, మునీర్, వారాల రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో సాయిబాబా ఆలయ 10వ వార్షికోత్సవం నేడే

### అధిక సంఖ్యలో రానున్న భక్తులు



తాండూరు మేజర్ న్యూస్ (మే 26)ః తాండూరు పట్టణ సమీపంలోని కొకట్ రోడ్ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీషిర్డీ సాయి బాబా ఆలయ పదోవ వార్షికోత్సవం నేడు శనివారం నాడు ఘనంగా నిర్వహించనున్నారు.ఎప్పటి మాదిరిగానే ఈసరి కూడా అంగరంగా వైభవంగా జరుపనున్నారు. ఉదయం ఐదు గంటల 15 నిమిషాలకు కాగాడా హారతి,ఏడు గంటలకు బాబా విగ్రహానికి క్షిరాభిషేకం, ఏడున్నర నుండి పది గంటల వరకు హోమాలు, 12గంటలకు మధ్యాహ్న హారతి, ఒంటి గంటకు మహా ప్రసాద అన్నదాన కార్యక్రమం,సాయంత్రం ఆరు గంటల 15 నిమిషాలకు సంధ్య హారతి, రాత్రి 8 గంటలకు సేజ్ హారతి,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఈ ఆలయం వెలసి ఉండడంతో సాయి బాబా భక్తులతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో వస్తుంటారు. ప్రతి గురువారం తోపాటు బాబా ప్రత్యేక రోజుల్లో భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు.

# సిపిఎం నాయకులను ముందస్తు అరెస్టులు చేసిన పోలీసులు



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 26): కందుకూరు మండల కేంద్రంలోని సర్వే నంబర్ 778లో ఇళ్ల స్థలాలు లబ్ధిదారులతో మీటింగ్ లో ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరవుతున్నారని ముందస్తు సమాచారంతో పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. సామరస్యంగా మీటింగ్ జరపాలని అనుకున్నా నాయకులని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ బెటాలియన్ తో ఇళ్లస్థలాలు లబ్ధిదారులు మహిళలను చూడకుండా భయాందోళన గురి చేసే పద్ధతిలో పోలీసుల ప్రవర్తన దుర్మార్గమని జాన్ వెస్లీ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరు ఎక్కడైనా సమావేశాలు పెట్టుకునేటువంటి హక్కు ఉందని ఆ హక్కును ఉల్లంఘించిన పద్ధతుల్లో పోలీసులు ప్రభుత్వ ఏజెంట్లుగా పని చేస్తూ నిరుపేదలైనటువంటి పేదలను భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు నాయకుల్ని అరెస్టు చేసి పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్ కు,మహిళలని మహేశ్వరం పోలీస్ స్టేషన్లో పెట్టడాన్ని ఇది చట్ట ఉల్లంఘన పద్ధతుల్లో వ్యవహరించినటువంటి పోలీసుల తీరును తప్పుపట్టారు. కందుకూరు మండల కేంద్రంలో 2007లో 185 మంది పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలిచ్చి నేటికీ కబ్జా చూపని కారణంగా ప్రజలంతా గత సంవత్సర కాలం నుంచి ఆందోళన చేస్తూ గుడిసెలు వేసుకొని నివాసం ఉన్నటువంటి పేదల పైన ప్రభుత్వం కక్షగట్టి పోలీసులు గుడిసెల్ని తొలగించిన తరువాత కోర్టుకెళ్లి స్టే తెచ్చుకొని పేదల మా ఇళ్ళ స్థలాలు అని చెప్పేసి అక్కడే అనేక పోరాటాలు ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. అక్రమ అరెస్ట్ లకు నిరసనగా తహసీల్దార్ ఆఫీసు నుంచి ర్యాలీగా పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి అరెస్టు చేసిన నాయకుల్ని తక్షణమే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నేటికైనా పేదల పక్షాన నిలబడేటువంటి పద్ధతుల్లో అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేటట్టుగా గతంలో పట్టాలిచ్చిన వారికి రెగ్యులరైజ్ చేస్తూ పట్టాలు లేని నిరుపేదలందరికీ ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలుగా ఉంటూ అద్దె ఇంట్లో జీవితాన్ని కొనసాగిస్తున్నటువంటి ప్రజలందరిని ఆదుకునే పద్ధతిలో ప్రభుత్వం ఉండాలని డిమాండ్ చేశారు. ఒకవేళ పేదల పక్షాన ఆలోచించకుండా ఇండ్ల స్థలాలు ఇల్లు కట్టించకుండా ప్రభుత్వం ముందుకు వెళ్లినట్టు అయితే రానున్న ఎన్నికల్లో పెద్ద ఎత్తున ప్రజల వ్యతిరేకతను చవిచూడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చొరవ తీసుకొని ఈ సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని కోరారు. అరెస్ట్ అయిన నాయకుల్లో మండల కార్యదర్శి బుడ్డీరపు శ్రీనివాస్, గుడిసెల పోరాట సంఘం అధ్యక్షులు రాయికంటి శేఖర్, నాయకులు గాదె సత్తయ్య, గాదే, కుమార్ లు ఉన్నారు. మహిళలని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ఇది రాచరిక వ్యవస్థకు అద్దం పట్టే విధంగా ఉందన్నారు. తక్షణమే ప్రజాస్వామ్యాన్ని కాపాడేటువంటి పద్ధతుల్లో స్వేచ్ఛగా ప్రజలు తన పోరాటాలని హక్కులను కాపాడేదాని కోసం పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామచందర్, మండల కమిటీ సభ్యులు ఏ, కుమార్, మండల కమిటీ సభ్యులు బుట్టి బాలరాజ్, ఎడ్ల నరసింహ, అరుణ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ పై స్పెషల్ డ్రైవ్ పరిశీలించిన బడంగ్ పేట్ మేయర్



జల్ పల్లి మేజర్ న్యూస్ (మే 26) మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్ పేట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని పలు డివిజన్ లలో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షన్ పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బడంగ్ పెట్ మేయర్ చిగురింత పారిజాత పరిశీలించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను జంగిల్ కటింగ్ చేయించారు. కాలనీలోని రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చివేయించారు. లీకేజీలున్న డ్రైనేజీలకు మరమ్మత్తులు చేయించారు. 22, 28 డివిజన్ లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ. ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయవద్దని కాలనీవాసులకు సూచించారు. స్వచ్ఛ ఆటోలు ఇంటింటికి కాలనీలకు చెత్త సేకరణకు వస్తున్నాయని, అందులోనే వేయాలని సూచించారు. డ్రైనేజీలు ఎక్కడైనా నిండుకున్న స్థానిక కార్పొరేటర్ కు తెలియజేస్తే సిబ్బంది వచ్చి క్లీన్ చేస్తారని అన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సువర్ణ గంటి అర్జున్, లిక్కి మమత, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

### ఉచిత వైద్య శిబిరం అభినందనీయం...పెండ్యాల సాయి మాలిక్



రాజేంద్రనగర్ మేజర్ న్యూస్ (మే 26 ) ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస సేవా సమితి వ్యవస్థాపకుడు పెండ్యాల సాయి మాలిక్ పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ బిల్డింగ్ వర్కర్ వెల్ఫేర్ బోర్డు ఆధ్వర్యంలో బుద్వేల్ లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పెండ్యాల సాయి మాలిక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రోగులకు ఈ సందర్భంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం పెండ్యాల సాయి మాలిక్ మాట్లాడుతూ.. ఏదైనా అనారోగ్య సమస్య వస్తే వెంటనే డాక్టర్ ని సంప్రదించి వైద్య చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతోందని చెప్పారు. ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటోన్న ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. బిసి, ఇసిజి, సుగర్ టెస్ట్తో ఇతర వైద్య పరీక్షలతో పాటు మందులు పంపిణీ చేస్తారని, ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : నారగూడెం మల్లారెడ్డి



రాజేంద్రనగర్ మేజర్ న్యూస్ (మే 26 ) కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మే 30 నుంచి జూన్ 30 వరకు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని ఉప్పరపల్లి భాజపా పార్టీ కార్యాలయంలో డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని డివిజన్ అధ్యక్షుడు బాబురావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ... రానున్న అసెంబ్లీ ఎన్నికలకు భాజపా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని వెల్లడించారు. నియోజకవర్గంలో పదివేల మందితో సభను నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించి వారితో సమావేశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి సత్యనారాయణ ముదిరాజ్, య్వామోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి బొక్క బాల్ రెడ్డి, మూల శ్రీనివాస్, కొత్త సోల్కర్ రెడ్డి, కె హరికిషన్ జీ, ఎస్. విట్టల్, జి.శ్రీకాంత్ రెడ్డి, కీర్తి శ్రీను, రాహుల్, రమాకాంత్, రఘుమ రెడ్డి, పవన్, మల్లేష్ చారి, స్వప్న రెడ్డి, రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అటవి జీవ వైవిధ్య సంస్థ,ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంఅవగాహన ఒప్పందం



రాజేంద్రనగర్ మేజర్ న్యూస్ (మే 26 )భారతీయ అటవీ జీవవైవిధ్య,పరిశోధనా విద్యా మండలి పరిధిలో హైదరాబాద్, దూలపల్లిలో ఉన్న అటవి జీవ వైవిధ్య సంస్థ గురువారం సాయంత్రం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో అవగాహన ఒప్పంద పత్రాలపై రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.సుధీర్ కుమార్, అటవి జీవవైవిధ్య సంస్థ డైరెక్టర్ ఇ.వెంకట్ రెడ్డి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... అటవీ సంరక్షణ, జీవవైవిధ్యం ,అటవీ వ్యవసాయంలో తమ సంస్థకు ఉన్న అనుభవాలను వివరించారు. ఈ ఒప్పందంతో ఇరు సంస్థలు కలిసి అటవీ వ్యవసాయం లో చేపట్టవలసిన పరిశోధనలు, కార్యక్రమాలకు ఊతం లభిస్తోందని అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్. సుధీర్ కుమార్ మాట్లాడుతూ... విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన జీవవైవిధ్య వనస్థలి దేశంలోనే మొదటిదని, దీని సంరక్షణ కోసం విశ్వవిద్యాలయం తీసుకున్న చర్యల గురించి వివరించారు. సుస్థిరమైన, లాభదాయకమైన అటవీ వ్యవసాయ నమూనాలను రూపొందించి రైతులకు చేరవేయుటకు, పోస్ట్ గ్రాడ్యుయేట్, పరిశోధనా విద్యార్థులకు, పరస్పర సమన్వయ పరిశోధన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ ఒప్పందం దోహదం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ కార్యక్రమాల సంచాలకులు డాక్టర్ జమునారాణి, అగ్రో ఫారెస్ట్రీ విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఏ.వి. రామాంజనేయులు, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు డాక్టర్ ఎం. వెంకటరమణ, డాక్టర్ సీమ, డాక్టర్ సుధారాణి, డాక్టర్ జె. సత్యనారాయణ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ పద్మజ, డాక్టర్ టి. చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ సూరం చెరువులో లభ్యమైన మృతదేహం

### కేసులో పురోగతి సాధించిన పహాడీ షరీఫ్ పోలీసులు





జల్ పల్లి మేజర్ న్యూస్ (మే 26) గురువారం 25 నాడు తుక్కుగూడ సూరం చెరువులో డ్రమ్ములో లభ్యమైన మృత దేహానికి సంబంధించి, కేసులో పురోగతి సాధించిన పహాడీ షరీఫ్ పోలీసులు. పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ తెలిపిన వివరాలు. చనిపోయిన వ్యక్తి, హైదరాబాద్ చంద్రాయన్ గుట్ట, బండ్లగూడ, పటేల్ నగర్ కు చెందిన వ్యక్తి గా గుర్తించారు. చనిపోయిన వ్యక్తి పేరు పురన్ సింగ్, తండ్రి దీన్ దయాల్ వయస్సు 30 సంవత్సరాలు, వృత్తి పానీపూరి వ్యాపారి. ఈనెల సోమవారం 22వ తారీఖున అతడు కనిపించకుండా పోవడంతో, అతని భార్య మమతా దేవి ఫిర్యాదు మేరకు 23 మంగళవారం నాడు సాయంత్రం చంద్రాయన్ గుట్ట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. చనిపోయిన వ్యక్తి 30 సంవత్సరాల క్రితం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి హైదరాబాద్ వచ్చి కుటుంబంతో పటేల్ నగర్ లో ఉంటూ పానిపురి బండి నడిపించుకుంటూ. జీవనం కొనసాగిస్తుండేవాడు అని పోలీసులు తెలియజేశారు

## తెలంగాణ ప్రభుత్వ కంటివెలుగుతో ప్రజలందరికి మేలు : నర్సప్పగూడలో కంటివెలుగును ప్రారంభించిన ఎంపిపి ప్రియాంకగౌడ్



నందిగామ, మేజర్న్యూస్ (మే 26): తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన కంటవెలుగుతో సామాన్య, పేదవర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతున్నట్లు నందిగామ ఎంపిపి ప్రియాంకశివశంకర్గౌడ్ అన్నారు. అంధత్వ నివారణ, కంటిచూపు సమస్యలతో బాదపడుతున్న ప్రజలందరు కంటివెలుగును సద్వినీయోగం చేసుకోవాలని ఎంపిపి కోరారు. నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో సర్పంచ్ గోవింద్ అశోక్కుమార్ ఆధ్వర్యంలో కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి ప్రియాంకగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటిచూపు సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారందరు కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కళమ్మ, ఉపసర్పంచ్ కాట్న శేఖర్, పంచాయతి కార్యదర్శి జానకిరామ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగిలి కుమార్, యాదగిరి, నర్సింహ్మా, కొత్తూర్ మాజీ వైస్ ఎంపిపి లక్ష్మిభూపాల్, వార్డుసభ్యులు సత్యమయ్య, ఎం. కృష్ణ, జి. శేఖర్, అంగన్వాడీ టీచర్ శోభారాణి, ఆశాకార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చర్యలేవి..?





- వరుస కథనాలు వస్తున్నా చలనం లేని టౌన్‌ప్లానింగ్
- నిజాంపేట్ కార్పొరేషన్లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- బాజాప్తా నిబంధనల ఉల్లంఘన
- దోచుకెళ్తున్న సెక్షన్ అధికారిణి, ఏసీపీ
- చోద్యం చూస్తున్న కమిషనర్





కుత్బుల్లాపూర్, మేజర్ న్యూస్): నిజాంపేట్ కార్పొరేషన్లో అక్రమ నిర్మాణాల జాతర అధికారుల దోపిడీ పర్వం కొనసాగుతూనే ఉంది. బరితెగించి మరి అనుమతులకు మించి అదనపు అంతస్థులు, నిర్మాణాలు పూర్తయ్యాక మార్టిగేజ్లు రిలీజ్ అయ్యాక అదనపు అంతస్తులు వేసి దోచేయడం, కార్పొరేషన్ స్థలాలకే రక్షణ లేకుండా పోవడం ఇలా వరుస వివాదాలు టౌన్ ప్లానింగ్ ను చుట్టుముడుతున్నా టౌన్ ప్లానింగ్ ఏసీపీ లో కానీ కమిషనర్ లో కానీ చలనం లేకుండా పోయింది. ఇదే అదునుగా ఇక కిలాడి అక్రమ నిర్మాణాల వద్ద మనుషులను పెట్టి వసూళ్లు చేస్తూ దోచేస్తున్నాడు. ఇలా నిజాంపేట్ కార్పొరేషన్ లో అక్రమ నిర్మాణాలు జాతర దోపిడీ పర్వం యథేచ్ఛగా సాగుతుంది. దీనిపై జిల్లా అదనపు కలెక్టర్( లోకల్ బాడీస్) చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు.

**మీ పెత్తనమేంది..?** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాల విషాహంలో సూర్య దినపత్రికలో వరుస కథనాలు ప్రచురిత మౌతున్న నేపథ్యంలో ఏసీపీ పూర్తిగా ఫ్రస్టేషన్ లోకి వెళ్ళినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా పత్రికలకు సమాచారం ఇస్తున్నారని టౌన్ ప్లానింగ్ చైనమెన్లపై విరుచుకుపడినట్లు తెలుస్తుంది. అక్రమ నిర్మాణాల వద్ద దోచుకెళ్లే సెక్షన్ అధికారిణికి పూర్తి బాధ్యతలు అప్పగి ంచి ఇక చైన్ మెన్లు ఫీల్డ్ కు వెళ్ళొదని హుకుం జారీచేసినట్లు తెలుస్తుంది. ఇక కార్పొరేషన్ లో అక్రమ నిర్మాణాలు జాతరే అని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**చోద్యం చూస్తున్న కమిషనర్ :** నిజాంపేట్ కార్పొరేషన్ అక్రమ నిర్మాణాలను కట్టడి చేయలేని కమీషనర్ రామకృాఎష్ణ చోద్యం చూస్తున్నారు. అక్రమ కట్టడాల విషయం లో పత్రికలో వరుస కథనాలు ప్రచురిమౌతున్నా వాటిని నియం త్రిచలేని నిస్సహాయ స్థితికి చేరుకు న్నాడు. కమిషనర్ తీరుపై ప్రతిపక్షాలు దుమ్మెత్తిపోస్తున్నా కనీసం మారడం లేదని వారు ఆరోపిస్తున్నారు. అడ్మినిస్టేట్ అధికారి, అయ్యిన కమిషనర్ నిజాంపేట్ కార్పొరేషన్ గాడిలో పెట్టలేకపోతున్నాడని ముఖ్యంగా టౌన్ప్లానింగ్ ను నియంత్రించలేని స్థితికి చేరుకున్నాడని అన్ని వర్గాలు ఆరోపిస్తున్నాయి. నిజాంపేట్ కార్పొరేషన్ పై అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) ప్రత్యేక నజర్ కేంద్రీకరించి అవినీతి పాలనపై ప్రత్యేక సమీక్ష చేయాలని అన్ని వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ముంపు నివారణ పనులు సకాలంలో పూర్తి చేయాలి-ఎమ్మెల్యే దేవిరెడ్డి



కర్మన్ఘాట్,మేజర్న్యూస్: ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం ఎస్ఎన్డిపి, జిహెచ్ఎంసి అధికారులతో కలసి గ డ్డి అన్నారం డివిపజన్ పరిదిలోని శంకేశ్వర బజార్,శివగంగా సినిమా థియేటర్ పరిసరాలలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాలనీ మీద నుంచి వచ్చే వరద శంకేశ్వర బజార్ నుంచి శివగంగా మీదుగా ప్రవహిస్తుందని అన్నారు. అట్టి వరద సాఫీగా సాగేందుకు మరి కొంత డ్రైనేజీ పనులు పూర్తికావాల్సివుందని తెలిపారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వరద ముంపు కాలనీలలో ఎటువంటి ఇబ్బందులు నెలకొనకుండా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు కోదండరాం నగర్, రెడ్డి బ్రదర్స్ కాలనీ ల గల్లీలు వరదముంపు నుంచి కొంత మేర నివారించడం జరిగిందని పేర్కొన్నారు.పనులు జరుగుతున్న సమయంలో కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎన్డిపిసి ఛీఫ్ ఇంజనీర్ కిషన్, జిహెచ్ఎంసి ఛీఫ్ ఇంజనీర్ జియావుద్దీన్, ఎల్బినగర్ జోనల్ కమిషనర్ పంకజ, అధికారులు బాస్కర్ రెడ్డి, అశోక్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, రమేష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ రెడ్డి, శివకుమార్, విక్కీ తదితరలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి మల్లారెడ్డి

- మెట్టు వెంకన్నతో కలిసి బాధితులకు ఎల్ఓసి చెక్కు అందజేసిన మంత్రి
- రూ. 2.50 లక్షల ఎల్ఓసి ఇప్పించిన మంత్రి, కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబసభ్యులు



జవహర్ నగర్, మేజర్న్యూస్ః ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటుందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్లోని 7వ డివిజన్ బీజేఆర్నగర్కు చెందిన ఎం యాదగిరి అనారోగ్యముతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పోరేటర్ మెట్టు ఆశకుమారి డివిజన్ అధ్యక్షులు మెట్టు వెంకన్నతో మంత్రి దృష్టికి తీసుకె ళ్లి దరఖాస్తు చేయించారు. సీఎం రిలీఫ్ పండ్ కింద రూ. 2.50 లక్షల ఎల్ఓసి చెక్కు మంజూరు చేయించి శుక్రవారం బాదిత కుటుంబానికి బోయిన్పల్లిలోని మంత్రి కార్యలయంలో మెట్టు వెంకన్నతో కలిసి ఆయన అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ....ఆరోగ్య పరంగా ప్రజలేవరు ఎటువంటి ఇబ్బందులు పడాల్సిన అవరం లేదన్నా రు. నిరుపేదల వైద్యం ఖర్చు ప్రభుత్వమే బరిస్తుం దని తెలిపా రు. పేదలకు అన్ని విధాల అండగా ఉంటా నని పేర్కోన్నారు .రూ. 2.50 లక్షల ఎల్ఓసి వచ్చేలా కృషి చేసి ఇప్పిం చిన మంత్రి మల్లారెడ్డి, కార్పోరేటర్ మెట్టు ఆశాకు మారి, అధ్యక్షులు మెట్టు వెంకన్న లకు యాదగిరి కుటంబ సభ్యులు కృత జ్ఞతలు తెలిపినారు. ఈకార్యక్రమంలో స్థానికులు నవీన్ గౌడ్, ఇస్తారి తదితరులు పాల్గోన్నారు.

# కోళ్ల ఫారంతో అనారోగ్యానికి గురవుతున్న అయిన పూర్ గ్రామస్తులు

## కోళ్ల ఫారం యజమానిపై చర్యలు తీసుకోవాలి : గ్రామస్తులు డిమాండ్





దోమ, మేజర్ న్యూస్ మే 26)ః కోళ్ల ఫారం యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని అయినాపూర్ సర్పంచ్ ఒక ప్రకటనలో అన్నారు. దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామ పంచాయతీలో గ్రామస్తులు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురవుతున్నారని గమనించిన సర్పంచ్ గార్లపల్లి మల్లేష్ శుక్రవారం గ్రామస్థులతో కలిసి అయినాపూర్ దిర్సంపల్లి మధ్యలో ఉన్న కోళ్ల ఫారం దగ్గరికి వెళ్లి పరిశీలించగా యాజమాన్యం తమ స్వలాభాల కొరకై ఇష్టానుసారంగా గుంతలను ఏర్పాటు చేసుకొని అందులో మురికి నీరు, చెత్త, చేదారం వివిధ రకాల వ్యర్థ పదార్థాలను నిల్వ ఉంచారు. వీటి కారణంగా ఈగలు దోమలు వ్యాప్తి చెంది గ్రామస్తులు రోగాన భారీన పడుతున్నారన్నారు. యాజమాన్యంను నిలదీయగా నేను అన్ని విధాలుగా టాక్స్ లు కడుతున్నాను కాబట్టి నేను ఏమీ మందులు కొట్టియ్యను మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి అని బెదిరింపులకు పాల్పడుతున్నారని సర్పంచ్ గార్లపల్లి మల్లేష్ పత్రిక ముఖంగా పేర్కొన్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అయినాపూర్ గ్రామ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కోళ్ల ఫారం యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుగ్గయ్య, వార్డ్ మెంబర్స్, నల్ల వెంకటేష్, నల్ల వెంకప్ప, రవికుమార్ గౌడ్, గ్రామ పెద్దలు మేకల బాబయ్య, బోయిన చంద్రయ్య, ఎర్ర అంజయ్య, గుడ్ల రాజు, గార్లపల్లి భీమయ్య, పొట్ట అంజయ్య, గుడ్ల అంజయ్య, బైండ్ల ఎరుపు మల్ల అంజయ్య, గార్లపల్లి దాసు,తలారి నర్సింలు,పుట్టుక కృష్ణ, గొల్ల దశరథ్, జోగు అంజయ్య, ఎండి హుస్సేన్, పాలేపల్లి శ్రీశైలం, మేకల సత్యం, బాలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం



ఘట్కేసర్, మేజర్న్యూస్(మే, 26): మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపిపి ఏనుగు సుదర్శన్రెడ్డి అధ్యక్షతన జరిపారు. ఘట్కేసర్లోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ సమావేశానికి జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్రెడ్డి, వైస్ ఎంపిపి కర్రె జంగమ్మ, ఎఫ్ఎస్సిఎస్ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ఎంపిడిఓ అరుణ, ఎంపిటిసిలు, సర్పంచ్లు, ఆయాశాఖల అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# సాకారమైన దశాబ్దాల కల...బీఆర్ఎస్ పేదల ప్రభుత్వం

## 118 జీఓ ప్రకారం లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన...ఎంపీ జి.రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యేటి.ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్ మేజర్ న్యూస్ (మే 26 )ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ జి.రంజిత్ రెడ్డి అన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ జి.రంజిత్ రెడ్డి మాట్లాడుతూ...అత్తాపూర్ సిక్ చావని ప్రభుత్వ భూమిలో 150 ఏళ్ల క్రితం ఇండ్లు నిర్మించుకున్న 1000 నిరుపేద సిక్కుకుటుంబాలకు పట్టాలు ఇవ్వాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 118 జీవో తీసుకువచ్చిందన్నారు. ఈ జీవో ద్వారా పేదల ఇండ్లను రెగ్యులరైజ్ చేసేందుకు సంకల్పించి పూర్తి పారదర్శకంగా 1000 మంది లబ్ధిదారులను ఎంపిక చేస్తే అందులో 776 లబ్ధిదారులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.మిగతా 150 మంది కుటుంబాలకు జూన్ చివరి వరకు అందజేస్తామని వివరించారు.స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ చొరవతోనే ఇది సాధ్యపడిందని కొనియాడారు. ఇంటి యజమానులుగా మారిన 776 మంది లబ్ధిదారులు నిశ్చితంగా ఎటువంటి భయం లేకుండా నివాసించవచ్చన్నారు. గత ప్రభుత్వంలో నిరాదరణకు గురైన అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యమిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో ఎలాంటి అవినీతి, అక్రమాలకుతావులేదని రంజిత్ రెడ్డి వెల్లడించారు. పేద ప్రజలంతా నిండు మనసుతో మరొకసారి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసిన జిల్లా మండల స్థాయి అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పేదల కష్టాలు తెలిసిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడి లేనివిధంగా పేద ప్రజల బాగోగుల గురించి ఆలోచించే సీఎం కెసిఆర్ మనకు దొరకడం అదృష్టం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో మున్ముందు మరింత మంది పేద ప్రజలకు లబ్ధి చేకూరేలా ప్రయత్నం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, మాజీ డీజీపీ తేజ్ దీప్ కౌర్, రాజేంద్రనగర్ ఆర్డిఓ చంద్రకళ, తాసిల్దార్ చంద్రశేఖర్ గౌడ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సారిక రెడ్డి, కార్పొరేటర్లు సంగీత గౌరీశంకర్,అర్చన, పలుకు చెరువు మహేష్, రగడం పల్లి శ్రవణ్, పెండ్యాల సాయి మాలిక్, సుఖ్ దేవ్ సింగ్, రణ్వీర్ సింగ్, హరిపాల్ సింగ్, రంజన్ సింగ్, జితేందర్ సింగ్,అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో భారీ పరమశివుని విగ్రహం ఆవిష్కరించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరంమేజర్ న్యూస్ (మే 26): తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ఎత్తైన భారీ మహేశ్వరుని విగ్రహం ఆవిష్కరణ శుక్రవారం జరిగింది. మహేశ్వరం నియోజకవర్గం పరిధి కొత్వాల్ చెరువు తండా చెరువుగట్టు పై కొలువుతీరిన పరమశివుని విగ్రహాన్ని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ జాతీయ మీడియా స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ చేశారు. రాష్ట విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరువతో 25 లక్షల వ్యాయంతో స్వర్గీయ ఇంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా సముద్ర మట్టానికి అత్యంత ఎత్తులో 30 అడుగుల భారీ శివుని విగ్రహాన్ని నెలకొల్పి ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దారు. పర్యాటకులు సేద తీరడానికి విశ్రాంతి గృహం విగ్రహం చుట్టూ హరిత వనాలు ఏర్పాటు చేస్తున్నారు. టీఎస్ ఐ ఐసి సహకారంతో కోటిన్నర వ్యయంతో చెరువు కట్ట సుందరీకరణ వాకింగ్ ట్రాక్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సునీతా అంద్యా నాయక్, సర్పంచ్ మోతీలాల్,నాయకులు రాజు నాయక్, చంద్రయ్య, అంబాయ్యా యాదవ్, కర్ణకార్ రెడ్డి, యాదయ్య,రాజేష్, వీరానాయక్, మల్లేష్ యాదవ్,నవీన్, ఆనందం, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా ప్రొసీడింగ్స్‌ను అందజేసిన వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



ధారూర్, మేజర్ న్యూస్ ( మే 26)ః మండల కేంద్రానికి చెందిన, ఃఏఖ పార్టీ ఈడిగి యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎన్నారం నర్సిములు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మరణించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భీమా పథకం ద్వారా మంజూరైన రూ. 5 లక్షల చొప్పున ఇద్దరికి పది లక్షల విలువ గల 2 ప్రొసీడింగ్ లను వల్ల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విభేద రహితంగా ప్రజలందరి శ్రేయస్సుకు కృషి చేస్తూ పాటుపడు తున్న తెలంగాణ ప్రభుత్వం అని కొనియా డారు.కాంగ్రెస్ విడి భారస లో చేరికధారూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్ల శివయ్య ఎమ్మెల్యే ఆనంద్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. అనంతరం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి. రాజు నాయక్, ప్రధాన కార్యదర్శి అంజయ్య, మండల రైతు బంధు అధ్యక్షులు వెంకటేశం, మండల మైనార్టీ అధ్యక్షులు ఇస్మాయిల్, టౌన్ యూత్ అధ్యక్షులు మహేష్, విద్యార్థి సంఘం అధ్యక్షులు శశాంక్, సోషల్ మీడియా విజయ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కరిస్తాం

## చైర్‌పర్సన్ మంజుల రమేష్



వికారాబాద్‌మేజర్ న్యూస్ (మే 26)ః వికారాబాద్‌లో మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వికారాబాద్ పట్టణానికి మిషన్ భగీరథ వాటర్ సరైన మోతాదులో రాకపోవడం కారణంగా శివారెడ్డిపేట చెరువు నీళ్లు కూడా ఫిల్టర్ చేసి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో నీళ్లు ఎర్రగా వస్తున్నాయని పట్టణ ప్రజల నుంచి ఫిర్యాదు రావడంతో ఫిల్టర్ బెడ్ ను సందర్శించినట్లు తెలిపారు. తమ దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మేనేజర్ కృపాకర్, వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 26)ః కోడంగల్ నియోజ కవర్గ కేంద్రంలో గల ఎరువులు, విత్తనాల దుకాణా లను శుక్రవారం వ్యవసాయ శాఖ ఏడిఏ శంకర్ రాథోడ్ , ఏవో బాలాజీ ప్రసాద్, ఎస్సై రవి గౌడ్ తో కలసి తనిఖీలు నిర్వహించి దుకాణ యజ మానులు డీలర్లకు పలు సూచనలు సూచిం చారు. అనంతరం ఏడీఏ శంకర్ రాథోడ్ మాట్లాడుతూ పంటలు పండించే రైతులు కావలసిన విత్తనాలు ఎరువులు ఉన్నప్పుడు తప్పకుండా షాపులో రసీదు తీసుకోవాల న్నారు. ఎరువులు విత్తనాల డీలర్లు లూజ్ పత్తి విత్తనాలు అమ్మ రాదని సరియైన లేబుల్ లేనటువంటి తెల్ల గుడ్డలోని పత్తి విత్తనాలను చినిగిపోయిన పగిలిపోయిన ప్యాకెట్లను విక్రయించకూడదని కాలపరి మితి దాటిపోయిన పత్తి విత్తనాలను అమ్మరాదన్నారు. అదికృత కంపెనీల ద్వారా కొన్న విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలి అని వారికి తోచినట్టుగా ఎరువులు విత్తనాలు అమ్మినట్లయితే డీలర్ల లైసెన్సు రద్దు చేస్తామని, చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని తెలిపారు . తనిఖీల్లో సీనియర్ అసిస్టెంట్ జయవర్ధన్, జూనియర్ అసిస్టెంట్ అంజనేయులు బిటిఎమ్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 111 ఎత్తివేత పరిశీలన కమిటీ సభ్యుడిగా టిఆర్ఆర్



పరిగి మేజర్ న్యూస్ (మే 26)ః ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం ఎత్తివేసిన జీవో 111 గురించి అధ్యయనం చేయటానికి టిపిసిసి అధ్యక్షులు, మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో సభ్యుడిగా పరిగి మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు టి.రాంమ్మో హన్ రెడ్డిని నియమించారు. కమిటీ చైర్మన్ గా ఏ ఐసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కోదండరాం రెడ్డినీ నీయమించగ సభ్యులుగా మాజి మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ తో ఇతరులను నియమించారు. ముఖ్యంగా ఈ కమిటి జీవో 111 ఎత్తివేత పై కేసీఆర్ ప్రభుత్వం యొక్క అంతర్లీన వైఖరిని స్పష్టంగా అధ్యయనం చేసి రిపోర్టును టిపిసీసీ కి అందిచాల్సిఉంటుందని వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.